www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 29 మార్చి 2024

5

కాకినాడ



జిల్లా కలెక్టర్‌గా నివాస్ నియామకం

ప్రజాశక్తి - కాకినాడ



కాకినాడ జిల్లా కలెక్టర్‌గా జె.నివాస్ నియమితులయ్యారు. నివాస్ ప్రస్తుతం రాష్ట్ర వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి కాకినాడ కలెక్టర్‌గా నివాస్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన డాక్టర్ కృతికా శుక్లా జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన కాకినాడ జిల్లాకు 2022లో కలెక్టర్‌గా వచ్చారు. సుమారు రెండేళ్లపాటు ఆమె ఇక్కడ కలెక్టర్‌గా సేవలు అందించారు.



2016 అక్టోబర్ 16న జరిగిన జడ్‌పి సమావేశంలో ధూషించుకుంటున్న తోట, పిల్లి



ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్‌చంద్రబోస్

పోరు వీడి... పోటీలో జోడి

సుదీర్ఘ కాలంగా వారిద్దరూ రాజకీయ ప్రత్యర్థులు. 35 ఏళ్లుగా వారిరువురు ముఖాముఖిగా తలపడుతున్నారు. కాని ఈ ఏడాది ఎన్నికల్లో వారిరువురూ కలిసి గెలుపుకోసం పాటుపడుతున్నారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు... శాశ్వత శత్రువులు ఉండబోరమని మరోమారు నిరూపించారు రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్.

- ఒకే వేదికపైకి తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్
- 35 ఏళ్లుగా రాజకీయ వైరానికి చెక్
- రంజుగా రామచంద్రపురం రాజకీయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

1989 ఎన్నికల నుంచి 2024 ఎన్నికల వరకు వేర్వేరు పార్టీల్లో ప్రత్యర్థులుగా తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్‌చంద్రబోస్ పోటీపడ్డారు. నాలుగు సార్లు ఒకరు, మూడుసార్లు ఒకరు ఎంఎల్‌ఎలుగా గెలుపొందారు. అప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలు తోట త్రిమూర్తులు గ్రూపు, పిల్లి బోసు గ్రూపులుగా విడిపోయారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పిల్లి సుభాష్‌చంద్రబోస్, టిడిపి నుంచి గుత్తుల శ్రీసూర్యనారాయణబాబు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా తోట త్రిమూర్తులు పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా గెలిచిన తోట త్రిమూర్తులు టిడిపి గూటికి చేరుకున్నారు. 1994 ఎన్నికల్లోను ఆయనే గెలుపొందారు. గుత్తుల సూర్యనారాయణబాబు వివిధ పార్టీలు మారుతూ మనుగడ సాగించలేకపోయారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో పిల్లి సుభాష్‌చంద్రబోస్, తోట త్రిమూర్తులు ప్రధాన పోటీదారులుగా మారారు. 1999 ఎన్నికల్లో పిల్లి బోసు, తోట త్రిమూర్తులుపై తిరిగి విజయం సాధించారు. అనంతరం తోట ప్రజారాజ్యంలో చేరారు. పిల్లి బోస్ వైసిపి కండువా కప్పుకున్నారు. 2014 ఎన్నికల్లో పిల్లి బోసు ఓటమి చెందారు. 2019 ఎన్నికల్లో వైసిపి ఓటమి పాలైన పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను మండపేట ఇన్‌ఛార్జిగా నియమితులయ్యారు. వైసిపి తరుపున చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, టిడిపి తరపున తోట త్రిమూర్తులు పోటీపడ్డారు. వేణు 5వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందగా ఓటమిపాలైన తోట త్రిమూర్తులు వైసిపిలో చేరిపోయారు. ఈ నేపథ్యంలో తోట పార్టీలో చేరికను ఇటు వేణు, అటు పిల్లి సుభాష్ చంద్రబోస్ తీవ్రంగా వ్యతిరేకించారు. అయినప్పటికీ తోటను వైసిపిలో చేర్చుకున్నారు. ఆ సమయంలో వైసిపి అమలాపురం పార్లమెంటరీ బాధ్యతలను తోటకు అప్పగించారు. తరువాత పరిణామాల్లో బోసు రాజ్యసభకు పంపించడంతో త్రిమూర్తులును మండపేటకు ఇన్‌ఛార్జిగా వేశారు. ఇదే సమయంలో తోటకు ఎంఎల్‌సి పదవి ఇచ్చారు. తరువాత మంత్రి వేణుపై వ్యతిరేకత వచ్చింది. అవినీతి ఆరోపణలు సైతం ప్రచారం కావడంతో ఆయన్ని రామచంద్రపురం నియోజవర్గం నుంచి రాజమహేంద్రరం రూరల్‌కు ఇన్‌ఛార్జిగా నియమించారు. తోట సైతం పార్టీ మారడంతో నియోజకవర్గంలో టిడిపికి బలమైన కేడర్ కరువైంది. ఈ నేపథ్యంలో బిసి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యానికి ఇక్కడ ఇన్‌ఛార్జి బాధ్యతలను టిడిపి అధిష్టానం అప్పగించింది. నియోజకవర్గంలో అందర్నీ కలుపుకొని వెళ్లడంలో విఫలం కావడంతో రామచంద్రపురం సీటను అమలాపురానికి చెందిన వాసంశెట్టి సుభాష్‌కు చంద్రబాబు కేటాయించారు.

కూటమి అభ్యర్థిగా ఉన్న వాసంశెట్టిన్ని ఎదుర్కొనేందుకు, బిసి, కాపుల ఓట్లు చీలకుండా ఉండేందుకు తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్‌చంద్రబోస్ కలిశారు. కాపుల ఓట్లు తోట త్రిమూర్తులు ద్వారా పిల్లి బోస్ తనయుడు పిల్లి సూర్యప్రకాష్‌కు మళ్లించాలని, అదేవిధంగా మండపేట నియోజకవర్గంలో బలీయంగా ఉన్న బిసి ఓటర్లను తోట త్రిమూర్తులకు సపోర్ట్ చేసే విధంగా ప్రణాళిక రచించారు. అందులో భాగంగానే ఇంత వరకు ప్రత్యర్థులుగా ఉన్న వీరంతా ద్రాక్షారామంలో ఒక వేదిక ఏర్పాటు చేసుకొని తోట త్రిమూర్తులు అనుచరులు, పిల్లి బోస్ అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. తమ కలయిక చారిత్రాత్మక అవసరమని ఇక్కడ గ్రూపుల పోరును విడిచిపెట్టి ఐక్యంగా పిల్లి సూర్య ప్రకాష్‌ను గెలిపించాలని తోట త్రిమూర్తులు పిలుపునిచ్చారు. మండపేటలో బిసిలంతా తోట త్రిమూర్తులకు విజయాన్ని అందించాలని బోసు కోరారు. నియోజకవర్గంలో వీరి కలయిక ప్రధాన చర్చనీయాంశమైంది. సాక్షాత్తు జిల్లా పరిషత్ సమావేశంలో ఒకరిపై ఒకరు చెప్పులు తీసుకున్న ఘటనలను సైతం మరచి ఆత్మీయ సమావేశంలో ఆలింగనాలు చేసుకోవడంతో అందరూ ఔరా..! అనుకున్నారు. వీరి కలయిక ఎన్నికల్లో విజయాలకు ఎలా సహకరిస్తుందో వేచి చూడాలి.



అనపర్తిలో టిడిపి జెండాలను దహనం చేస్తున్న టిడిపి శ్రేణులు

అనపర్తిలో ఉద్రిక్తత

- బిజెపికి సీటు కేటాయించడంతో భగ్గుమన్న టిడిపి శ్రేణులు
- కంటతడి పెట్టుకున్న మాజీ ఎంఎల్‌ఎ నల్లమిల్లి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, బిక్కవోలు

టిడిపి నాయకులు, కార్యకర్తల నిరసనలతో అనపర్తిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పొత్తులో భాగంగా అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సీటను బిజెపికి కేటాయించడంతో టిడిపి కార్యకర్తలు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. బుధవారం రాత్రి నుంచి మొదలైన ఆందోళనలు గురువారం తారాస్థాయికి చేరుకున్నాయి. టిడిపి పోస్టర్లు, జెండాలు, ఆ పార్టీ సింబల్ అయిన సైకిల్‌ను దహనం చేశారు. కార్యకర్తలను నిలువరించేందుకు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆయన తనయుడు మనోజ్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి నల్లమిల్లి మాట్లాడారు. కార్యకర్తలు ఆందోళన చెందొద్దంటూ పిలుపునిచ్చారు. తనకు టికెట్ రాకుండా పెద్దకుట్ర జరిగిందనితనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించనున్నట్లు స్పష్టం చేశారు. ఓ దశలో కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రజల నిర్ణయం మేరకు ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు. టిడిపికి మద్దతు ఇవ్వబోనని, బిజెపికి ఓటు వేయమని చెప్పబోనని స్పష్టం చేశారు. నియోజక వర్గంలో ఏ మాత్రం బలం లేని బిజెపికి ఎలా సీటు కేటాయిస్తారని ప్రశ్నించారు.

ఫలించని చంద్రబాబు మంత్రాంగం

నల్లిమిల్లిని రామకృష్ణారెడ్డిని బుజ్జగించేందుకు చంద్రబాబు చేసిన ప్రయత్నం విఫలయత్నమైంది. చంద్రబాబు నల్లమిల్లికి ఫోన్ చేసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. రామకృష్ణారెడ్డి నిర్మోహమాటంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నియోజక వర్గ పరిస్థితిని, కార్యకర్తల ఆవేదనను వివరించారు. అక్రమ కేసులు ఎదుర్కొని పార్టీ కోసం ప్రాణాలొడ్డి పనిచేశానని తెలిపారు. గతంలో వైఎస్‌ఆర్ పిలిచినా పార్టీని వీడలేదని తెలిపారు. తమరి కోసం తెగించి పోరాడిన కొద్ది మందిలో తాను ఒకడినంటూ గుర్తు చేశారు.

కుటుంబ సమేతంగా ప్రజల ముందుకు వెళ్తా...

కుటుంబ సమేతంగా ప్రజల ముందుకు వెళ్లి తనకు తన కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి ప్రజల మద్దతు కోరతానని రామకష్ణారెడ్డి తెలిపారు. ఐదేళ్లలో వైసిపి తనపై ఎన్ని కుట్రలు చేసినా మట్టు బెట్టాలని చూసినా, తనపై 39 కేసులు, కార్యకర్తలపై 200 సుమారు కేసులు పెట్టినా వెనకడుగు వేయలేదని గుర్తు చేశారు. టిడిపి కోసం అహర్నిశలు కష్టపడ్డానని అలాంటి తనకు టిక్కెట్టు ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తనకు టికెట్ రాకుండా ప్రస్తుత అనపర్తి ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి బావమరుదులు పనిచేశారన్నారు. టిడిపిలో తన కుటుంబానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదన్నారు.

కదిలొచ్చిన అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - తాళ్లరేవు



రైతులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ అధికారులు

మండలంలోని పి.మల్లవరం గ్రాంట్ ప్రాంతానికి నీటిపారుదల శాఖ అధికారులు తరలివచ్చారు. ఎండిపోతున్న పొలాల్లో మోటారు సైకిళ్లను బుధవారం నడిపి రైతులు నిరసన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలోనే గురువారం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీర్ సతీష్‌కుమార్, ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాసరావు, ఇతర అధికారుల బృందం మల్లవరం గ్రాంట్ గ్రామానికి కదిలి వచ్చారు. గ్రామానికి వచ్చిన అధికారులను రైతులు నిలదీశారు. రబీ సాగుకు పూర్తి స్థాయిలో సాగునీరు ఇస్తామన్నా భరోసాతోనే పంటలను సాగు చేశామని, అయితే పంట మధ్యలో అవసరమైన సాగునీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయని, ఈ నష్టాన్ని ఎవరు భరిస్తారని రైతులు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వళ్ళు రాజుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు రైతుల సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. వెంటనే సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతాంగ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఓఎన్‌జిసి, రిలయన్స్ సంస్థల వల్ల సాగునీటి ఎద్దడి సమస్య తలెత్తుతుందని దుయ్యబట్టారు. రైతాంగానికి కేటాయించిన సాగునీటిని మల్లంకోట లాకు వద్ద, తాళ్ళరేవు డివైడింగ్ టైం వద్ద పైపులైను ద్వారా ఆయా ఆయిల్ కంపెనీలు తరలించుకుపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అధికారులకు వివరించారు. సాగునీటి ఎద్దడి నివారణకు తక్షణమే విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తామని రైతులకు అధికారులు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఓఎన్‌జిసి పైపులైను ద్వారా కొంత మేరకు సాగునీరు అందిస్తామన్నారు. చీఫ్ ఇంజనీర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పైపులైన్లు వేరే ఛానల్‌పై ఏర్పాటు చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం ఎండిపోతున్న పంట పొలాలను అధికారులు పరిశీలించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు దూళిపూడి వెంకటరమణ, రైతులు దడాల కృష్ణ, పంపన శ్రీను, గుత్తుల కృష్ణ, సూరంపూడి శ్రీను, మావుళ్ళు, సత్యనారాయణ, మహేష్ పాల్గొన్నారు.

ఓఎన్‌జిసి పైపులైన్ ద్వారా సాగునీరు విడుదల

మండలంలో పి.మల్లవరం గ్రాంట్ ప్రాంతంలో ఎండిపోతున్న పంటలకు ఓఎన్‌జిసి పైపులైన్ ద్వారా గురువారం సాగునీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డిఒ కిషోర్ పర్యవేక్షణలో పంటపొలాలకు సాగునీటిని తరలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ సాగునీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జెఇ ఇ. ఈశ్వర్, తహశీల్దార్ శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చేరికలు...ప్రచారాలు..రాజీనామాలు..

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇదే సమయంలో జంపింగ్‌లు ఊపందుకున్నాయి. కాకినాడ స్థానిక 10వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మోసా దానమ్మ, మాజీ కౌన్సిలర్ మోసా పేతురు తమ అనుచరులతో కలిసి వైసిపికి రాజీనామాలు చేసి టిడిపిలో చేరారు. వీరికి టిడిపి అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి కొండ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మోసా అప్పారావు, మోసా విజయ్ కుమార్ పాల్గొన్నారు. 20వ డివిజన్‌లో వనమాడి కొండబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. **కాకినాడ రూరల్** మండలంలోని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, వైసిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టీఫెన్ ఆనంద్ ఆధ్వర్యంలో డ్రైవర్స్ క్లినర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలేటి వాసు ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జె. నాగమణి, ఎ.ప్రభాకర్, నురుకుర్తి రామకృష్ణ, గోపిశెట్టి పద్మజ పాల్గొన్నారు..**ఏలేశ్వరంలో** వైసిపి వరుపుల సుబ్బారావుకు టిక్కెట్టును కేటాయించడాన్ని నిరసిస్తూ పలువురు రాజీనామాలు చేశారు. ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, కౌన్సిలర్ అలమండ చలమయ్య, మాజీ ఎంపిపి పాండ్రంకి అప్పారావు వైసిపికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను వైసిపి జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబుకు పంపించారు. రాజకీయాల్లో ఎంఎల్‌సి అనంత ఉదయభాస్కర్ జోక్యాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. **కాజులూరు** మండలంలోని మంజేరు, శీల గ్రామాల్లో టిడిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ పర్యటించారు. శీల సర్పంచ్ కోమలి టిడిపిలో చేరారు. వీ టిడిపి, జనసేన పార్టీ నాయకులు గుబ్బల యేసురాజు, పేపకాయల బాబ్జి, కూనపరెడ్డి శివ పాల్గొన్నారు. **సామర్లకోట** మాజీ కౌన్సిలర్ పంతాడి ధనరాజ్, జి.మేడపాడుకు చెందిన జనసేన నాయకులు వైసిపిలో చేరారు. అభ్యర్థి దవులూరి దొరబాబు వారికి పార్టీ కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో దవులూరి సుబ్బారావు, గంగిరెడ్డి అరుణ, ఊబా జాన్ మోజెస్, ఆవాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. హుస్సేన్‌పురంలో టిడిపి అభ్యర్థి, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన ఇన్‌ఛార్జ్ తుమ్మల బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, నాయకుడు గొరకపూడి చిన్నయ్యదొరను మర్యాదపూర్వకంగా కలిశారు. **రౌతులపూడి** మండలంలోని ఉప్పంపాలెం, పి.చామవరంలో వైసిపి అభ్యర్థి వరుపుల సుబ్బారావు గడప గడపకూ వైసిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. గొల్లు వెంకటరమణ, కాకి నానీ, రాపర్తి రామకృష్ణ, వాసిరెడ్డి జమీలు, తాతాజీ, సర్ణం శ్రీను పాల్గొన్నారు. **ఏలేశ్వరం** జనసేన కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభతో భేటీ అయ్యారు. రానున్న ఎన్నికల్లో ప్రచారం, ఎన్నికల వ్యూహరచనపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు వరుపుల తమ్మయ్యబాబు, వివిఎస్ఎన్.రాజేష్, బద్ది రామారావు, పర్వత సురేష్ పాల్గొన్నారు. **యు. కొత్తపల్లి** మండలం గోర్సలో ఎంపీ వంగా గీత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్, ఆనాల సుదర్శన్ పాల్గొన్నారు. నాగులపల్లికి చెందిన పలువురు మాజీ ఎంపిపి భావన్నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం, వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వడిశెట్టి బుచ్చిరెడ్డి, ఉమ్మిడి జాను, సర్పంచులు నక్క మణి కంఠ పాల్గొన్నారు. **పెద్దాపురం** 25వ వార్డులో వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి దవులూరి దొరబాబు విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. వైసిపి నాయకులు నెక్కంటి సాయి ప్రసాద్, తాడి రాజశేఖర్, విడదాసరి రాజా, బొబ్బిలి వీర వెంకట దుర్గ, వాసంశెట్టి గంగ, షేక్ రఫీ పాల్గొన్నారు.



సామర్లకోట హుస్సేన్‌పురంలో ప్రచారంలో రాజప్ప

పిఆర్ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - కాకినాడ

పిఆర్ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, నగర కార్యదర్శి వాసు కళాశాల ప్రిన్సిపల్ బి.తిరుపాణ్యంకి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 3 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న కళశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కళాశాలలో పూర్తిస్థాయిలో పర్మినెంట్ అధ్యాపకుల్ని నియమించాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులు భర్తీ చేయాలని, అన్ని డిపార్ట్మెంట్లకు అదనపు తరగతి గదులు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్‌ను కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు సంజయ్, నగర ఉపాధ్యక్షులు అభిషేక్ పాల్గొన్నారు.



ప్రిన్సిపల్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

శక్తి సామర్థ్యం, మార్పిడిపై అవగాహన ర్యాలీ

పెద్దాపురం: శక్తి సామర్థ్యం, శక్తి మార్పిడిపై అవగాహన ర్యాలీ జరిగింది. గురువారం స్థానిక సుధా కాలనీలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎర్నెస్ట్ సికెపి ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ ర్యాలీని నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు




విద్యార్థులతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్‌పి సత్యనారాయణ

ప్రజాశక్తి - గండేపల్లి

ఎన్నికల సమయంలో ఎటు వంటి అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్‌పి సత్యనారాయణ హెచ్చరించా రు. గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్ సందర్శిం చిన అనంతరం మండలంలో సమస్యాత్మక గ్రామాలైన ఉప్పలపాడు, జెడ్.రాగంపేట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవల్లో పాల్గొంటే జీవితాంతం కేసులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. స్థానిక పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ లక్ష్మణరావు, ఎస్ఐ నౌడు రామకృష్ణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఉద్యోగాల సాధనకు దోహదం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధి

ప్రజాశక్తి - గండేపల్లి

అవగాహన సదస్సు ద్వారా వృత్తి నైపు ణ్యాలను మెరు గుపర్చుకుని ఉద్యోగాల సాధనకు దోహదం చేస్తాయని ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో 'ట్రిపుల్ ఇ' విభాగంలో 'అధునాతన ఎంబెడెడ్ సిస్టమ్స్' అనే అంశంపై వారం రోజులపాటు జరిగిన అవగాహన సదస్సు ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా జరిగిన అవగాహన సదస్సులో ఎలక్ట్రానిక్ రంగంలో వినియోగించే ప్రోట్యూస్ సాఫ్ట్‌వేర్, 8051 మైక్రోప్రాసెసర్ రూపకల్పన, కీల్ సాఫ్ట్ వేర్‌లోని ప్రోగ్రామింగ్, దాని అప్లికేషన్‌లపై విద్యార్థులు ఎంతో అవగాహన పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ప్రతినిధి బి.మహీధర్, డీన్ డాక్టర్ కెవిఎస్ఆర్.మూర్తి, విభాగం అధిపతి డాక్టర్ ఎన్‌వి.శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు, పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కోటనందూరు

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జనవిజ్ఞాన వేదిక, మద్యపాన పోరాట వ్యతిరేక సమితి జిల్లా సభ్యులు నాగభూషణ్‌రావు అన్నారు. గురువారం స్థానిక యువకులకు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యానికి అలవాటు పడి విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, కుటుంబాలు విచ్ఛిన్నమైపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.సూర్య నారాయణ, కె.సింహాచలం, వి.తరుణ్, జి.ప్రసాద్ పాల్గొన్నారు.



మద్యం వల్ల నష్టాలను వివరిస్తున్న నాగభూషనరావు

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల కోడ్ అమల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు కన్వీనర్, ఎంపిడిఒ జి.ఉషారాణి హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని జె తిమ్మాపురం, కట్టమూరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామ పరిధిలో ఎక్కడా రాజకీయ పార్టీల పోస్టర్లు, ఫ్లెక్సీలు, స్టిక్కర్లు లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో మండల విస్తరణాధికారి కె. రాజశేఖర్, పంచాయతీల కార్యదర్శులు సుభాని, నక్కా సత్యనారాయణ మూర్తి, రాధాకృష్ణ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ ఉషారాణి

టిడిపి ప్రభుత్వంలో బిసిలకు సముచిత స్థానం

ప్రజాశక్తి - రౌతులపూడి

రాబోయే ఎన్నికల అనంతరం ఏర్పాటు అయ్యే టిడిపి ప్రభుత్వం బిసిలకు సముచిత స్థానం ఉంటుందని టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ అన్నారు. గురువారం మండలంలోని ములగపూడిలో జయహో బిసి సభ టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసిలకు రాబోయే టిడిపి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం గిడ్డజాము గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తంటాపూరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి ఆమె కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, మాజీ ఎంపిపిలు భాస్కర్‌బాబు, బద్ది రామారావుపాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వీడియో కాన్ఫరెన్స్ టివి చోరీ

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ టీవీ చోరీకి గురైయింది. ఈ మేరకు గురువారం కార్యాలయ పరిపాలన అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నౌడు రామకృష్ణ మాట్లాడుతూ చోరీకి గురియైన టీవి సుమారు రూ.50 వేలు ఉంటుందని ఈ చోరీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

సారాబట్టీలు ధ్వంసం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వెలిచేరు గౌతమి గోదావరి లంక ప్రాంతంలో నాటు సారా తయారీ కేంద్రాలపై గురువారం ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా బట్టీలను ధ్వంసం చేసి నాటు సారా తయారు చేయటానికి నిల్వ చేసిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఏడిద రోడ్డులోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో గుర్తుతెలియని యువకుని మతదేహం లభ్యం అయింది. ఇతని వయస్సు సుమారుగా 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటాయని పూర్తి వివరాలు తెలియాల్సిందని విఆర్ఒ నాగూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ నాంచారయ్య తెలిపారు.

కోతి దాడిలో బాలికకు గాయాలు

ప్రజాశక్తి- గోపాలపురం

కోతి దాడిలో మూడేళ్ల బాలిక తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాలిక తల్లిదండ్రులు మాట్లాడుతూ తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన గోతం బ్లెస్సి, పవన్ కుమార్ దంపతులు మూడేళ్ల బాలికతో కలిసి మండలంలోని పెద్దాపురం గ్రామానికి ఒక రైతు పొగాకు పంట పనులకు వలస వచ్చారు. ఈ క్రమంలో సాయంత్రం ఆడుకుంటూ ఉండగా కోతి ఆ బాలిక తలపై తీవ్రంగా దాడి చేసింది. పక్కనే ఉన్న రైతు చూసి కోతిని తరిమికొట్టాడు. వెంటనే బాలికను గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా వైద్యులు వెంటనే వ్యాక్సిన్ వేసి, తలకు సుమారు 40 కుట్లు వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పాపను ఆసుపత్రిలోనే వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

ఇద్దరు వాలంటీర్ల సస్పెండ్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం సమనస గ్రామంలో ఇద్దరు వాలంటీర్లను సస్పెండ్ చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అమలాపురం ఎండిఒ గురువారం తెలిపారు.ఈ నెల 27న అమలాపురం మండలం కామనగరువు జిల్లా పరిషత్ పాఠశాల్లో స్థానిక వైసిపి నాయకులతో కలిసి విద్యార్థులకు బైబిల్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సమనస గ్రామంలో వాలంటీర్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మేక వెంకన్న బాబు, ఉడుముల ప్రసాదరావు పాల్గొన్న విషయం తెలిసిందే.

30న ఉపకరణాల కోసం శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 30న పిఠాపురంలోని బిఎంఆర్ బాలికల హైస్కూల్లో వికలాంగ విద్యార్థుల ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనంద్‌రావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. జిల్లా పరిధిలోని పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి, సామర్లకోట, పెద్దాపురం మండలాల భవిత కేంద్రాల్లో 1 నుంచి 12 వ తరగతి చదువుతున్న వికలాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ నిర్ధారణ శిబిరం జరుగుతుందన్నారు.

లయన్స్ క్లబ్ విజన్‌కు అవార్డులు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

లయన్స్ క్లబ్ కాకినాడ విజన్‌కు లయన్స్ ప్రాంతీయ సదస్సులో పలు పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎంవిఎస్ఎల్.ప్రసూన మాట్లాడుతూ సామర్లకోటలో జరిగిన లయన్స్ ప్రాంతీయ సదస్సులో రీజియన్ చైర్మన్ సిహెచ్.శ్రీదేవి చేతుల మీదుగా 16 పురస్కారాలను అందుకున్నామన్నారు. ఉత్తమ క్లబ్, అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి ఉత్తమ సేవలకు పురస్కారాలు లభించాయని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎన్.శ్రీదేవి రెడ్డి, కోశాధికారి బి. శ్రీవాణి, సభ్యులు ఎం.రమాసుందరి, సిహెచ్.విజయలక్ష్మి, ఎం.మీనాక్షి పాల్గొన్నారు.

రెడ్డి సుబ్రహ్మణ్యంకు అభినందనలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులుగా నియమితులైన రెడ్డి సుబ్రహ్మణ్యంను కాకినాడ రూరల్ నియోజకవర్గ టిడిపి కో కో-ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో పలువురు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో కూటమి బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవు వెంకన్న, పలవెల త్రిమూర్తులు గాయత్రి, కౌజు నెహ్రూ, కర్రి శ్రీను, ఎజ్జల బాబ్జి కామేశ్వరరావు, కోన వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

విజయమే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి - కిర్లంపూడి

రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కలిసి పనిచేసి తనను గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉలిసి ఐరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, జడ్‌పిటిసి తోట గాంధీ, నాయకులు చదరం చంటిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ పాల్గొన్నారు.

విద్య, పరిశుభ్రతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'భావితరాల కోసం నిలబడదాం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని మురారి గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు వయోజన పరిశుభ్రత, ఉన్నత విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, పాఠశాల హెచ్‌ఎం ఎన్.అమ్మాజీ, ఇన్‌ఛార్జ్ సాయిబాబా అభినందించారు . ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కె.తరుణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ ఎం.రఘునాథ్, ఎస్.గోపి సాయిరామ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సువిధ యాప్ ద్వారా ప్రచార అనుమతులు

ప్రజాశక్తి - కాకినాడ

రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి అవసరమైన అన్ని అనుమతులను సువిధ యాప్ ద్వారా 24 గంటల్లో మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను, సూచనలను వివరించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్చి 22 నాటికి మొత్తం 16,14,198 మంది ఓటర్లు ఉన్నారన్నారని తెలిపారు. సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ అనుమతులను సువీధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ యాప్‌లో నమోదైన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి 24 గంటల్లో అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆమె వివరించారు. సువీధ యాప్ వినియోగంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన పెంపొందించు కోవాలన్నారు. జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులపై నమోదైన కేసుల వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందిస్తున్నట్లు చెప్పారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 1169/2023; A.S.S.R. 4768/2023

Between:

ఉప్పలపాటి వెంకట మాణిక్య దేవి అండ్ అనదర్ ...పిటీషనర్స్

మరియు

పేపకాయల ఖాధర్ బాబూరావు అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్

To,

R_1 : **పేపకాయల ఖాధర్ బాబూరావు,** తండ్రి: వెంకటరావు, వయస్సు 67 సం॥లు, డో.నెం. 1-116, రామాలయం దగ్గర, మెయిన్ రోడ్, పెనుమళ్ళ గ్రామం, కాజులూరు మండలం, కాకినాడ జిల్లా.

R_2 : **పేపకాయల వీరభద్రరావు,** తండ్రి: వెంకటరావు, వయస్సు 67 సం॥లు, - డిటో -

R_3 : **పేపకాయల విజయలక్ష్మి,** భర్త: వీరభద్రరావు, వయస్సు 62 సం॥లు, - డిటో -

ప్రకటన

పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం **ది. 04-04-2024 సం॥రం** తేదీ నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ తరపున ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరచవలెను. లేని యెడల సదరు తీర్పు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రాచకొండ వెంకట సుబ్రహ్మణ్యం
కాకినాడ. పిటీషనర్స్ తరపున న్యాయవాది
ది.28-03-2024 కాకినాడ.

CHANGE OF NAME

I, NARSIPURAM VENKATALAKSHMI WIFE OF NO, 15805872A RANK L/NK NARSIPURAM TEJESWARA RAO RESIDENT OF VPO-BRAHMANATARLA, TEH PALASA, DIST SRIKAKULAM, ANDHRA PRADESH, HAVE CHANGED MY NAME IN MY HUSBAND ARMY RECORD FROM NARSIPURAM VENKATALAKSHMI TO **MUNAKALA VENKATALAKSHMI** VIDE AFFIDAVIT DATED 18-03-2024 BEFORE SESSION COURT RAJAHMUNDRY.

NAME CHANGE

I, **BUELA VIJAYA KUMAR GOSALA,** W/o. VIJAYA KUMAR GOSALA VYAGHRA, 10-2-3/8, Near Haritha Hospital, Nidadavole, East Godavari District, A.P. 534301, have changed my name from **GOSALA BUELA** (Old Name) to **BUELA VIJAYA KUMAR GOSALA** (New Name). Hence after all my documents and correspondence will be continue with my New Name **BUELA VIJAYA KUMAR GOSALA.**

IN THE COURT OF HONOURABLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT: RAJAMAHENDRAVARAM
O.S NO: 365 /2023

Between:
State Bank of India, Pushkarghat Branch, Rajahmundry Rep. by its Branch Manager ***...Plaintiff***
VS
Khalilullakhan Durrani Mohammad ***...Defendant***

SUMMONS

To
Khalilullakhan Durrani Mohammad, S/o Durrani Mohammad Kadharkhan, Muslim, Aged 50 Years, D.NO: 62-9-22, Ramalayam Road, Veerabhadrapuram, Rajahmundry.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs 8,85,154/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 08-04-2024** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said **court at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన కట్టా పెద్ది కృష్ణ, S/o. నారాయణమూర్తి కు చెందిన పాస్‌పోర్టు, ఇతర పత్రాలు కలిగిన బ్యాగ్ పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **A2700726.** ది. 06-03-2024వ తేదీన కొమరగిరిపట్నం నుండి అల్లవరం వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కట్టా పెద్ది కృష్ణ
S/o. నారాయణమూర్తి
దేవి సెంటర్, కొమరగిరిపట్నం
అల్లవరం మండలం
సెల్: 9032033319

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట గ్రామం, తమ్మవారి వీధి, డోర్ నెం. 24-9-16/1 కు చెందిన కడమటి సత్యనారాయణ గారి భార్య కడమటి వీర వెంకట మంగతాయారు కు చెందిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, కాపవరం గ్రామంలో సర్వే నెం. 71/1, 0-25 సెంట్లు భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 1147/1994, ది. 09-03-2024 నాడు సామర్లకోటలో మండల తహశీల్దార్ కార్యాలయంనకు వెడుతూ జిరాక్సు తీయించుకొనుటకు వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందజేయమని కోరుతున్నాము.

కడమటి వీర వెంకట మంగతాయారు
W/o. సత్యనారాయణ, డోర్ నెం. 24-9-16/1,
మండపేట, మండపేట మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9849558880

In the Court of the 7th Additional Junior Civil Judge at Kakinada
I.A. No. 5/2023 in **O.S. No. 16/2023**

Between:
Union Bank of India (Previously Andhra Bank) at Rajeswari Nagar Branch, Kakinada, rep. by its Branch Manager ***...Petitioner/Plaintiff***
AND
M/s. First Treat Bakers, rep. by its Proprietor Gadde Sai prasanna Lakshmi and another
...Respondents/ Defendants

To:
R-1: Gadde Sai Prasanna Lakshmi, D/o. Gadde Purnachand, aged 23 years, R/o. Door No. 12-250, FCI Colony, Ramanayya peta, Kakinada - 533005.

R-2: Sri Pilli Srinivas, FCI Colony, Ramanayyapeta, Kakinada - 533005.

పై నెంబరు పిటిషన్‌లో 1వ మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొకుచు కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 08-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎ.ఎస్.వి.నాగవల్లి, అడ్వకేట్
కాకినాడ, సెల్ 9246698956

In the Court of the 7th Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 16/2023

Between:
Union Bank of India (Previously Andhra Bank) at Rajeswari Nagar Branch, Kakinada, rep. by its Branch Manager ***...Plaintiff***
AND
M/s. First Treat Bakers, rep. by its Proprietor Gadde Sai prasanna Lakshmi and another
...Defendants

To:
D-1: Gadde Sai Prasanna Lakshmi, D/o. Gadde Purnachand, aged 23 years, R/o. Door No. 12-250, FCI Colony, Ramanayya peta, Kakinada - 533005.

D-2: Sri Pilli Srinivas, FCI Colony, Ramanayyapeta, Kakinada - 533005.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొకుచు కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 08-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎ.ఎస్.వి.నాగవల్లి, అడ్వకేట్
కాకినాడ, సెల్ 9246698956

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు

ఐఏ నెం. 271/2022, ఐ.ఏ. నెం.272/2022
ఐ.ఏ. నెం. 273/2022, ఒ.ఎస్. నెం. 46/2014

పిటీషనర్లు /వాదులు:
1) తాడిమళ్ళ సుబ్రహ్మణ్య బ్రహ్మాజీరావు (డైడ్)
2) తాడిమళ్ళ సూర్యకుమారీ దేవి
3) తాడిమళ్ళ వెంకట శ్రీరామచంద్రమూర్తి (డైడ్)
4) పెద్దాడ శ్రీవాణి
5) తాడిమళ్ళ వెంకట జ్యోతీ లక్ష్మణ్
6) తాడిమళ్ళ శ్రీరామ పద్మావతి
7) తాడిమళ్ళ సుబ్రహ్మణ్య సూర్య భార్గవ్
8) తాడిమళ్ళ సుబ్రహ్మణ్య సూర్య భరత్

రెస్పాండెంట్స్/ ప్రతివాదులు:
1) ప్రోతాప్రగడ ఉమామహేశ్వరరావు అనే మహేష్ (డైడ్)
2) ప్రోతాప్రగడ సూర్యనారాయణ
3) ప్రోతాప్రగడ సూర్యకుమారి
4) ప్రోతాప్రగడ మురళీ
5) ప్రోతాప్రగడ ప్రసన్న

పిటీషనర్లు / వాదులు తరపున దాఖలు చేస్ని పబ్లికేషన్స్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు పై నెంబరు దావాలోని పిటీషనర్లు/ వాదులు కొవ్వూరు 9వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో పై నెంబరు దావాను వారి హక్కులు నిమిత్తం దావా వేసియున్నారు. ఆ దావాలో 1వ ప్రతివాది యైన ప్రోతాప్రగడ ఉమామహేశ్వరరావు అనే మహేష్ చనిపోయిన దర్మిలా వారి వారసులు అయిన 3, 4, 5వ రెస్పాండెంట్లను 3, 4, 5వ ప్రతివాదులుగా చేర్చమని ఐఏ నెం. 271/2022, ఐ.ఏ. నెం. 272/2022, ఐ.ఏ. నెం. 273/2022 దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్లు శ్రీ కోర్టు వారు ఆమోదం పొంది సదరు విషయంను మీలో 5వ రెస్పాండెంటుకు నోటీసుల ద్వారా తెలియజేయమని ఆర్డరు జారీ చేసినందున, సదరు 5వ రెస్పాండెంట్ అయిన ప్రోతాప్రగడ ప్రసన్నకు ఎన్నిసార్లు నోటీసు పంపినను ఆమె కావాలనే తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున ఇందు మూలకముగా తెలియజేయునది ఏమనగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీరు **దివి. 02-04-2024వ తేదీ ఉదయం 10 గం॥లకు** శ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో హాజరై పై నెంబరు ఐ.ఏలలో మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని అభ్యంతరాలు తెలుపగలరు. ఒకవేళ మీరు హాజరు కానట్లయితే శ్రీ కోర్టు వారు మీపై తీసుకొనే పరోక్ష ఉత్తర్వులకు బాధ్యత వహించవలెను.

టి.ఎన్.వి.రమణమూర్తి
ఎమ్.గోపి, అడ్వకేట్లు, కొవ్వూరు
ఎస్.బెనర్జీ విజయకుమార్
కొవ్వూరు అడ్వకేట్, భీమవరం-1,
తేది:27-3-2024 సెల్: 9440644116

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - కాకినాడ

మే 13 న జరగనున్న ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. మిలిటరీ రోడ్ శారదాదేవి ఆలయ ప్రాంతంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న రజక కమ్యూనిటీ హాల్ భవనంలో ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటయిందన్నారు. 24 గంటలూ నిరంతరాయంగా పనిచేసేలా మూడు షిఫ్ట్‌లలో 12 మంది ఉద్యోగులు ఈ కంట్రోల్ రూమ్‌లో పని చేస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు, సమస్యలు ఉంటే ప్రజలు ఈ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చునన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884-2349400కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

నీరే ఆధారం

ప్రజాశక్తి - యానాం

సకల జీవ కోటికి నీరే ఆధారమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవివి. సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక గిరియం పేట పెరుంతలైవర్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం డి.త్రిమూర్తులు అధ్యక్షతన ప్రపంచ జల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జీవకోటికి నీరే ఆధారమని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, ఎస్.అగ్రహారం, డి.జె.పురం

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని ఎస్.అగ్రహారం, డి.జె.పురం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **సర్వం శ్రీనివాస్,** సర్పంచ్, ఎస్.అగ్రహారం
మిరియాల జోగిరాజు, సర్పంచ్, డి.జె.పురం
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **ఎం.వి.ఎస్.రెడ్డి**
పంచాయతి కార్యదర్శి, ఎస్.అగ్రహారం, డి.జె.పురం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, రాఘవపట్నం, జల్లం

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని రాఘవపట్నం, జల్లం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **రాయిపల్లి లోవరాజు,** సర్పంచ్, రాఘవపట్నం
యాదాల శాంతి, సర్పంచ్, జల్లం
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **ఎం.వి.ఎస్.రెడ్డి**
పంచాయతి కార్యదర్శి, రాఘవపట్నం, జల్లం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, పారుపాక

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని పారుపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **వక్కల్ల లక్ష్మి**
సర్పంచ్, పారుపాక గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **పి.శివశంకర్**
పంచాయతి కార్యదర్శి, పారుపాక గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, పి.చామవరం, ఎం.చామవరం

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని పి.చామవరం, ఎం.చామవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **నందమూరి వెంకన్నదొర,** సర్పంచ్, పి.చామవరం
అడపా సత్యవాణి, సర్పంచ్, ఎం.చామవరం
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **కె.శ్రీనివాసరావు,** పంచాయతి కార్యదర్శి
పి.చామవరం, ఎం.చామవరం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, గిడజం

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని గిడజం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **ఎన్.పరంజ్యోతి**
సర్పంచ్, గిడజం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **బి.రవి కిరణ్**
పంచాయతి కార్యదర్శి, గిడజం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, లచ్చిరెడ్డిపాలెం

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **చిత్ర రమణమ్మ**
సర్పంచ్, లచ్చిరెడ్డిపాలెం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **రాజాల సియోనుకుమార్**
పంచాయతి కార్యదర్శి, లచ్చిరెడ్డిపాలెం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, ఎస్.పైడిపాల

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని ఎస్.పైడిపాల గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **జిగిరెడ్డి నారాయణమ్మ**
సర్పంచ్, ఎస్.పైడిపాల గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **వై.నానాజి**
పంచాయతి కార్యదర్శి, ఎస్.పైడిపాల గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, ఎ.మల్లవరం

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని ఎ.మల్లవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **చిందాడ రాజు**
సర్పంచ్, ఎ.మల్లవరం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **డి.మూర్తి**
పంచాయతి కార్యదర్శి, ఎ.మల్లవరం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, ఎన్.ఎన్.పట్నం

రి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.28-3-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని ఎన్.ఎన్.పట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు ముగ్గురు (3)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 30-3-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **సింగంపల్లి వెంకటకృష్ణ**
సర్పంచ్, ఎన్.ఎన్.పట్నం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **పి.శివశంకర్**
పంచాయతి కార్యదర్శి, ఎన్.ఎన్.పట్నం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా